మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

**ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**నవాబుపేట, జూలై 16 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంలోని గ్రామాల అభివృద్ధి, పేదల అభివృద్ధి అని ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి అన్నారు. నవాబుపేట మండల పరిధిలోని రేకుల చౌడపూర్, జంగమయ్యపల్లి, యనమనగండ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. రేకుల చౌడపూర్‌లో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్మన్‌గండ్ల వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు కళ సహకారం అవుతుంది అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల కంటే చెప్పకుండానే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, ఏఎంసీ చైర్మన్ హర లింగం, వైస్ చైర్మన్ తులసిరామ్ నాయక్, వాసుయాదవ్, జహీర్ అక్తర్, ఖాజానవాజ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

భూత్పూర్ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల

# కోల్డ్‌వార్

- ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలతో మొదలైన మాటల యుద్ధం
- సవాల్‌కు ప్రతిసవాళ్లతో విరుచుకుపడుతున్న మండల నేతలు
- భూత్పూర్‌లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్



**భూత్పూర్, జూలై 16, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది భూత్పూర్‌లో రాజకీయ రంగులు పులుముకుంటున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష టీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల ప్రచ్ఛన్నయుద్ధం మొదలైందనే చెప్పాలి. పక్షం రోజుల క్రితం బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుతో మొదలైన మాటల తూటాలు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య తీవ్రమైన, పరుష పదజాలంతో తారాస్థాయికి చేరుకోగా, ఇది కాస్త మండల నేతలపై పడింది. ఆయా పార్టీల పట్టణ, మండల అధ్యక్షులు ఒకరిని మించి మరొకరు మీడియా సమావేశాలేర్పాటు చేసి అభివృద్ధిలో మేం అంటే మేం అని చెప్పుకొచ్చారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధేంటో..ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏంటో బహిరంగ చర్చకు సిద్ధమంటే సిద్ధమంటూ సవాల్‌కు ప్రతి సవాల్ విసిరారు. వీరి తీవ్రపదజాలానికి, పరుషపదజాలానికి –మిగతా3లో..

అనుమతుల పేరుతో

# అక్రమ ఇసుక రవాణా

- వంగూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గున్న ఆనంద్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న గున్న ఆనంద్ రెడ్డి

**వంగూరు, జూలై 16 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల అనుమతుల పేరుతో డిండిచింతపల్లి గ్రామంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని ఈ అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గున్న ఆనంద్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రెవెన్యూ కార్యాలయం నుండి తేదీ:10-07-2025 వరకే నూతన ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక అనుమతులు ఇవ్వడం జరిగిందని, కేవలం 20 ట్రాక్టర్స్‌కు మాత్రమే అనుమతులు ఇచ్చారు కానీ అధికార పార్టీకి చెందిన నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఈరోజు వరకు రోజుకు 70 ట్రాక్టర్లతో రోజుకు 200 ట్రిప్పుల వరకు కూడా –మిగతా3లో..

దొంగతనం కేసును

# ఛేదించిన పోలీసులు

- రూ.1.5 లక్షల నగదు, 1వెండి బార్,
- 5 జతల వెండి పట్టీలు, ఒక బైకు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీఐ



వివరాలు వెల్లడిస్తున్న సిఐ

**వడ్డేపల్లి, జూలై 16 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా శాంతి నగర్ పట్టణంలోని శ్రీనివాస జ్యువెలరీ షాప్‌లో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేధించారు. కేసుకు సంబంధించిన వివరాలను సీఐ టాటాబాబు బుధవారం వెల్లడించారు. ఈనెల 3న ఉదయం 10 గం.లకు శాంతినగర్ పట్టణంలోని శ్రీనివాస జ్యువెలరీ షాపు యజమాని శ్రీనివాసులు తన షాపు తెరుచుకుని సర్దుకుంటుండగా దొంగలు దృష్టి మళ్లించి నగదు ,వెండి ఆభరణాలు కలిగిన –మిగతా3లో..

వడ్డీ లేని రుణాలతో

# ప్రోత్సాహం

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళల అండగా ఉంటుంది
- ప్రజలకు తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి






సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, జూలై 16 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అందుకు అనుగుణంగా మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహిస్తున్నట్లు దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గంలోని రెండు మండలాలు మదనపూర్, కొత్తకోట కు సంబంధించి రాయల్ ఫంక్షన్ హాల్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ దేశానికి తొలి మహిళ ప్రధాని అయిన ఇందిరమ్మకు ఉక్కు మహిళాగా పేరుగాంచిందన్నారు. 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో అమెరికా మధ్యవర్తిత్వానికి తలొగ్గకుండా పాకిస్తాన్ పై విజయం సాధించి పాకిస్తాన్ ను రెండు ముక్కలుగా విడగొట్టిందని గుర్తు చేశారు. అలాంటి ఉక్కు మహిళా ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే కుటుంబాలు బాగుపడతాయనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు ప్రభుత్వం వీలు కల్పించి రూ. 6500 కోట్లు ఆర్టీసీ యాజమాన్యానికి చెల్లించింది అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో 43 వేల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తుందన్నారు. ఇందుకు రూ.1.26 కోట్ల రూపాయలు విద్యుత్ శాఖకు చెల్లించడం జరిగింది. 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు వ్యవసాయ సాగుకు పెట్టుబడి సాయం కింద రైతులందరికీ రైతు భరోసా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. విద్యా, వైద్యానికి బలోపేతం చేసేందుకు నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మించడం జరుగుతుంది. రూ. 200 కోట్ల వ్యవయతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్కూల్ యూనిఫారంలు మహిళా సంఘాల ద్వారానే కుట్టించడం జరిగింది. త్వరలో కొత్తకోట మిరాస్ పల్లి వద్ద మహిళలకు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆర్టీసీ బస్సుకు యజమానులను చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన వస్తువులు హైదరాబాద్ లో వెళ్లి అమ్ముకొని లబ్ధిపొందడానికి శిల్పారామంలో అవకాశం కల్పించడం జరిగిందన్నారు. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన అభయ హస్తం పథకాన్ని తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తాను న్యాయవాద వృత్తిని వదిలేసి ప్రజా సేవలో నిమగ్నమైనట్లు తెలిపారు. దేవరకద్రలో రూ. 2000 కోట్ల వ్యయంతో బ్రహ్మోస్ క్షిపణుల కర్మాగారం ఏర్పాటు, అడ్డాకుల వద్ద డ్రై పోర్ట్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఏ కుటుంబంలో అయితే మహిళా ఆర్థికంగా బలోపేతంగా ఉంటుందో ఆ కుటుంబం ఆర్థికంగా బాగుంటుందనీ అన్నారు కుటుంబంలో మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబం మొత్తం విద్యావంతులుగా ఉంటారు. అందుకే ప్రభుత్వం.మహిళల ఆర్థిక స్వావలంబనకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు. జిల్లాకు 15.5 కోట్ల వడ్డీని తిరిగి మహిళా సంఘాల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. దేవరకద్రలోని రెండు మండలాలకు కలిపి రూ. 3.44 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు ముందుకు వస్తే రుణాలు ఇచ్చి ప్రోత్సహించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వ్యాపారాలు చేసేందుకు నైపుణ్య శిక్షణ సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మహిళా సమాఖ్యలకు, మండల మహిళా సమాఖ్యలకు స్వంత భవనాలు ఉండేందుకు వనపర్తిలో రూ.5 కోట్ల వ్యయంతో మహిళా సమాఖ్య భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు 50 వేల ఏకరూప దుస్తులను మహిళా సంఘ సభ్యుల ద్వారానే కుట్టించడం జరిగిందన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు – మిగతా4లో..

శిథిలావస్థలో

# తహసీల్దార్ భవనం

**ఊట్కూర్, జూలై 16 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం పైకప్పు పెచ్చులు ఊడి కింద పడడంతో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. కార్యాలయంలోని మచ్చులకు పెచ్చులు ఊడి సిమెంటు లేకుండా సీకులే మాత్రమే కనిపిస్తున్నాయని, పని మీద కార్యాలయంలోకి వెళ్లాంటెనే ఎప్పుడు పెచ్చులు ఊడి మీద పడతాయెమోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రికార్డు సెక్షన్‌లో పెచ్చులు ఊడుతాయని భయంతో ఫ్యాను తీశారు. కానీ మరమ్మతులు చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడా భయంతో విధులు నిర్వహిస్తున్నామని, ఈ విషయంపై మరమ్మతుల కోసం పై అధికారులకు తెలియజేశామని తహసీల్దార్ చింతరవి తెలిపారు.



తహసీల్దార్ భవనంలో మచ్చుకు పెచ్చులు ఊడిన దృశ్యం

# పెబ్బేరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి

- రూ.11 కోట్ల 26 లక్షలతో 30 పడకల ఆసుపత్రి
- సుమారు రూ.8 కోట్లతో నిర్మించనున్న గోదాముల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



30 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**పెబ్బేరు, జూలై 16 ప్రభాతవార్త :** ఆసియా ఖండంలోనే గుర్తింపు పొందిన పెబ్బేరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెబ్బేరు మునిసిపాలిటీలో నూతనంగా నిర్మించనున్న 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోయిన వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంతో పాటు మరో నూతన గోదాం నిర్మాణానికి ఎంఎల్ఏ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రూ. 11కోట్ల 26లక్షల వ్యయంతో 6 పడకల నుంచి 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించి నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నోఏళ్లుగా ప్రధానంగా ఉన్న సమస్యను తీర్చేందుకే ప్రభుత్వం ప్రస్తుతం రూ.11.26 కోట్లను విడుదల చేసిందన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ జాతీయ రహదారిని ఆనుకుని ఉండడంతో రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భంల్లో క్షతగాత్రులను మొదట పెబ్బేరుకే తీసుకువస్తారని గత పాలకుల నిర్లక్ష్యంతో ఇక్కడి ఆసుపత్రిని 6 పడకలకే పరిమితం చేయడంతో ట్రీట్మెంట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఈ సమస్యపై పూర్తిగా స్టడీ చేసి రాష్ట్రంలో సీఎంతో పాటు మంత్రులను కలిసి వెంటపడి భట్టి విక్రమార్కను ఒప్పించి 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని చెప్పారు. ముందుగా పెబ్బేరు మార్కెట్‌యార్డులో గతంలో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన గోదాం భవన నిర్మాణానికి, పాటు మరో 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల మరో గోదాం నిర్మాణానికి ప్రభుత్వం దాదాపు 8 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని ఎమ్మెల్యే – మిగతా4లో..

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్

- ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలి
- పర్యటన సజావుగా జరగడానికి శాఖల వారీగా బాధ్యతలు కేటాయింపు
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 16 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ తనకు స్పష్టమైన ఆదేశాలు సలహాలు సూచనలు అందజేస్తున్నట్లు కలెక్టర్ ఈసందర్భంగా తెలిపారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండలపరిధిలోని జటప్రోలు రైతువేదికలో ఈనెల18వ తేదీన శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జటప్రోల్ లో పర్యటన సందర్భంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ రకాల బాధ్యతలను అప్పగించామన్నారు. పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా విధులు నిర్వహించి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ప్రతి విభాగానికి ఒక ప్రత్యేక అధికారి నియమించామని, వారు తమ పరిధిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా, భద్రత ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేయాలని, రోడ్ల మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని, స్వాగతం కోసం రెడ్ కార్పెట్ ఏర్పాటు చేయాలని, పర్యటన సమయంలో ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాలన్నారు. అలాగే ప్రాంగణం ఆకర్షణీయంగా ఉండేలా పుష్పాలంకరణ మరియు సుందరీకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని, ప్రజలు మరియు అధికారుల కోసం సీటింగ్ సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతా పరమైన ఏర్పాట్లలో భాగంగా సంబంధిత వారికి పాస్‌లు సమయానుసారం అందించాలన్నారు. సభకు అత్యధిక సంఖ్యలో మహిళలు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు హాజరవుతారని అందుకు అనుగుణంగా వసతులు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, షెడ్యూలు ప్రకారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల వద్ద ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బహిరంగ సభకు విచ్చేసి ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని, అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవేక్షించాలి, పర్యటన మొత్తం సమయంలో అప్రమత్తంగా ఉండాలి, ముఖ్యమంత్రి – మిగతా4లో..

# రోడ్డెక్కిన రైతన్నలు

**పత్తి విత్తన సమస్యలను పరిష్కరించాలని రైతులు రోడ్డుపై పెద్ద ఎత్తున ధర్నా**

**అయిజ, జూలై 16, ప్రభాతవార్త:** పత్తివిత్తన సమస్యలను పరిష్కరించాలంటూ బుధవారం బింగిదొడ్డి గ్రామం సమీపంలో గల అయిజ గద్వాల ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున రైతులు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి మా నడిగడ్డ ప్రాంతంలో పత్తి విత్తన ఉత్పత్తి పంటను పండిస్తున్నామని, ఇక్కడ కంపెనీలు ఆర్గనైజర్లు ఇప్పటివంకు వారు ఎలా చెప్తే అలా అగ్రిమెంట్ ప్రకారమే నడుస్తున్నామని అయితే ఈ సంవత్సరం విత్తనం విత్తి 45 రోజులు అయ్యి క్రాసింగ్ మొదలు పెట్టిన తరుణంలో ఇప్పుడు ఎకరాకు రెండు క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామని లేదంటే పత్తి పంటను తొలగించాలని, ఆర్గనైజర్లు చెప్పడంతో తాము తీవ్ర నిరాశ – మిగతా4లో..



రోడ్డుపై నిరసన తెలుపుతున్న రైతులు

## ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తుంది

**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఆర్థిక అభివృద్ధి : ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**ఖిల్లాగణపురం,జూలై 16, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నిటిని ఒక్కొక్కటి నెరవేరుస్తూ వస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఖిల్లా గట్టు ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లే మార్గంలో పల్లె ప్రకృతి వనం వద్ద నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అలనాటి వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అన్నదాతలకు మంజూరైన రాయితీ రుణాలకు సంబంధించిన పత్రాలను అందజేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్నదాతలకు కావలసిన అన్ని రకాల పథకాలను అమలు చేస్తుందని అన్నారు సింగిల్ విండో బ్యాంకుల నుంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గోల్డ్ లోను వ్యవసాయ రుణాలు దీర్ఘకాలిక రుణాలను అందజేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుగుణ ఎఫ్ఆర్ఓ మంజుల సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు కామరాజు వనపర్తి మండల మాజీ ఎంపీపీకి చ్చారెడ్డి వెంకటేశ్వరరావు క్యామ వెంకటయ్య గంజాయి రమేష్ ఆగారం ప్రకాష్ సాయి చరణ్ రెడ్డి. పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

## తెలంగాణ సంక్షేమ చరిత్రలో కొత్త అధ్యాయం

**జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు**

**దేవరకద్ర, జూలై 16 ప్రభాతవార్త:** నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతో రేషన్ కార్డుల పంపిణీ నీ ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో పేదలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన చేయలేదు. ఈరోజు రేషన్ షాప్‌ల వద్ద క్యూ లైన్‌లో నిలబడి కోట్లాదిమంది సన్న బియ్యం తీసుకుంటున్నారన్నారు. రేషన్ కార్డులలో దాదాపు 26 లక్షల మందికి పేర్లు మార్చుకునే అవకాశం ఇచ్చాం. పేదవాడి ఆత్మగౌరవం, ఆకలి తీర్చే ఆయుధంగా పనిచేస్తుందని, ఆలోచన చేసి లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరే విధంగా రేషన్ కార్డులను జారి చేస్తున్నామన్నారు. అధికారం చేపట్టిన ఏడాది కాలంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వమని అన్నారు. పండగ చేయాలన్న లక్ష్యంతోనే రైతంగానికి అండగా నిలవాలని 21 వేల కోట్ల రూపాయలతో లక్షల మందికి రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేశామన్నారు. నేడు 5 లక్షలతో గౌరవంగా ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తున్న మన ప్రజా ప్రభుత్వం... ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా... ప్రజల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యం, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థులకు ఒక వరం

**పెబ్బేరు, జూలై 16 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణం ప్రాథమిక పాఠశాల చెంచువాడలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పా ల్గొన్న స్థానిక నాయకులు అక్కి శ్రీని వాస్ గౌడ్, తోకల సత్య నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ప్రాథమిక పాఠ శాలలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన పాల్గొనడం చాలా సంతోషించి దగ్గర విషయమని, ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థులకు ఒక వరం లాంటివని, కావున ప్రతి విద్యార్థిని చెంచువాడ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందా లని తెలియజేశారు. ఇక్కడ పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులు చాలా అంకితభావంతో పనిచేస్తు న్నారని ఉపాధ్యాయులను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.చిన్న రాములు, మజి కౌన్సిలర్ ఎల్లస్వామి, ఉపాధ్యాయురాలు మాధురి, ఛాత్రోపాధ్యాయులు శిరీష చంద్రకళ పార్వతి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

## ఫోటోగ్రాఫర్లకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, జూలై 16 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటారని ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి తీసు కువస్తే పరిష్కరిస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఫోటోగ్రాఫర్లకు సంఘం తరఫున అందించే రాష్ట్రస్థాయి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటో గ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండదండగా ఉంటానని ఫోటోగ్రాఫర్ల సంఘానికి కావలసిన సంఘ భవన నిర్మాణాన్నీ త్వరలోనే ఏర్పాటు చేసుకుందామని ఎమ్మెల్యే అన్నారు. సోనీ కంపెనీ తరఫున నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లకు వీడియో గ్రాఫర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




ఫోటోగ్రాఫర్లతో ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి

## మెడికల్ ఆఫీసర్ కొరకు దరఖాస్తు

**నారాయణపేట ప్రతినిధి, జూలై 16 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాంలో గల మెడికల్ ఆఫీసర్ (కాంట్రాక్ట్ విధానములో) పనిచేయుట కొరకు వైద్య, ఆరోగ్యశాఖాధికారి, నారాయణపేట జిల్లా కార్యాలయమునకు, ఏంబిబిఎస్ విద్యార్థులు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ అయివారు ఈ నెల 21 ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా.కె. జయచంద్రమోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఉద్యోగ దరఖాస్తుఫారం, అన్ని ఒరిజినల్ ధృవపత్రాలతో వైద్య, ఆరోగ్యశాఖాధికారి, కార్యాలయము, నారాయణపేట జిల్లాలో హాజరు కావాలని కోరారు. మిగతా వివరాల కొరకు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు.నారాయణపేట.తెలంగాణ.జిఓవిఇన్ కు సంప్రదించాలని తెలిపారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**కోయిలకొండ, జూలై 16 ప్రభాతవార్త :** కోయిలకొండ మండలంలోని పలు గ్రామాలలో ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రాంపాల్ బుధవారం తనిఖీ చేశారని మండల వ్యవసాయ శాఖ అధికారి యామారెడ్డి తెలిపారు. ఎరువులకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారన్నారు. డీలర్లు అందరూ ఎరువుల కృత్రిమ కొరత సృష్టించరాదని సూచించడం జరిగిందన్నారు. మండలంలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న అధికారి రాంపాల్

## నేడు మండల టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**కోయిలకొండ, జూలై 16 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిలకొండలో గల వీరభద్ర స్వామి దేవాలయం ఆవరణలో నేడు మండల టిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కోయిలకొండ మాజీ సర్పంచ్ బి. కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఆయన తెలిపారు. సమావేశంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల గురించి, గ్రామ గ్రామాన పార్టీని పటిష్టం చేసేందుకు చర్చించడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతూ వారి సమస్యల సాధన కొరకు పోరాటం చేయడం తదితర సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించడం జరుగుతుందన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసేందుకు మండల టిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ సోషల్ మీడియా వారియర్స్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**చిన్నపిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు**

**క్రమం తప్పకుండా సకాలంలో వేయించాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**శ్రీరంగాపూర్, జూలై 16 ప్రభాతవార్త :** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం సందర్శించారు. చిన్నారులకు టీకాలు వేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా సకాలంలో వేయించాలని సూచించారు. టీకాల సమాచారం ఎప్పటికప్పుడు చేరవేయాలని సూచించారు. 100 పిల్లలకు టీకాలు వేయాలని వారి సమాచారం ఎప్పటికప్పుడు అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. డయాబెటిక్ పరీక్షలు చేసి మందులు ఇవ్వాలన్నారు. విద్యార్థులందరికీ కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలి. పిల్లలకు పాఠశాల దశ నుంచే కంప్యూటర్ విద్యపై పట్టు సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన కృత్రిమ మేధస్సు (ఏఐ) శిక్షణ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. బుధవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ ఎస్ బాలికల పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు. కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ సమస్య లేకుండా నాణ్యమైన ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకోవాలని విద్యార్థులు కృత్రిమ మేధస్సు శిక్షణ తీసుకునేటప్పుడు హెడ్ సెట్ తప్పకుండా పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఇచ్చిన యూజర్ ఐడి వారే వాడే విధంగా చూడాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు గణితంలో మంచిపట్టు సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు గణిత ప్రశ్నలను సంధించి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట టీబి ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, వైద్య సిబ్బంది పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

# ప్రమాణ స్వీకారోత్సవానికి మున్సిపల్ కమిషనర్ స్థల పరిశీలన

**ఆత్మకూర్ జూలై 16,ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించి బుధవారం రోజు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని మార్కెట్ యార్డు ఆవరణలో స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం త్వరలో జరుగుతుందని ఎందుకు సంబంధించి అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయడమే కాకుండా స్థలాన్ని పరిశీలించనున్నట్లుగా ఆయన తెలిపారు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ యార్డుల సంబంధించి కమిటీల నియామకం పూర్తి అయినప్పటికీ ఆత్మకూర్ మార్కెట్ యార్డు అధ్యక్ష పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా గత నెల రోజులుగా జరిపిన చర్చలు సఫలం కావడంతో ఎట్టకేలకు ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ముహూర్తం ఖరారు కావడం విశేషం ఇప్పటికే మార్కెట్ యార్డు నూతన చైర్మన్గా ఆత్మకూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ద్వారా తెలిసింది గత సంవత్సరం కాలంగా ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ పాలకవర్గం లేకపోవడం చేత రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని నూతన పాలకవర్గం చర్చించి రైతుల సమస్యలు పరిష్కరించే విధంగా చీరలు తీసుకోవాలంటే ఉమ్మడి మండలానికి చెందిన పలు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు బుధవారం రోజు మార్కెట్ యార్డ్ ఆవరణలో ప్రమాణ స్వీకారోత్సవానికి స్థల పరిశీలన నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు, వెంకట నరసింహారావు జంగం వెంకటేశ్వర్లు చెట్ల శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో స్థల పరిశీలన చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శశిధర్

# డా.కొత్త జంగి రెడ్డి సేవలు మరువలేం

**కన్నీరుతో కొనసాగిన సంతాప సభ**

**ఉప్పునుంతల, జూలై 16 ప్రభాతవార్త :** మధుర స్వభావి, సౌమ్యుడు, పేదలకు అండగా, అందరితో ఆప్యాయతతో పలకరింపుతో కలుపుకుపోయే మనసత్వం గల వ్యక్తి,కుల మతాలను తేడా లేకుండా ఆర్థిక సహాయం అందిస్తూ,యువత ను ఉత్సాహ పరుస్తూ వచ్చేవారు డా. కొత్త చిన్న జంగి రెడ్డి అని ఆయన చేసిన సేవలు మరువలేమని తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.స్వగ్రామంలో ఉన్న తన సొంత ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సంతాపసభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంతాపసభలో పలువురు ఆయన చేసిన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కంటతడి పెట్టారు. ఆయన ఆశయాలను కొనసాగించేలా కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. ఆయన లేకపోవడం స్వగ్రామంతో పాటు మండలానికి, కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు ఎంఎల్ సి గోరటి వెంకన్న, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఐఎఎస్ కట్ట చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ భీరం మాధవరెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అంతటి రజిత మల్లేష్, మృతుని సోదరుడు కొత్తపెద్ద జంగి రెడ్డి, కుమారుడు శ్రీకాంత్ రెడ్డి, మిత్ర మండలి సభ్యులు అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి, మద్దు శ్రీనివాస్ రెడ్డి, కందాళ రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కట్టఅనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దునరేందర్ రెడ్డి,కడపజిల్లా రైల్వేకోడూరు చెందిన సుబ్రహ్మణ్యంరాజు,రాజస్థాన్, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు, నియోజకవర్గంలోని అన్ని మండలంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**అలరించిన కళాజాత....** డాక్టర్ కొత్త చిన్న జంగి రెడ్డి మృతుని స్మరించుకుంటూ కళాజాత బృందం ప్రతినిధి కన్నా సుధాకర్, గోపాల్ బృందం పలువురిని కంట తడి పెట్టించింది.



సంతాప సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీ

# రైతు అవగాహన సదస్సు నిర్వహించిన అధికారులు

**నవాబుపేట,జూలై 16 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులకు తమ పంటల్లో యూరియా వాడకం తగ్గించాలని అవసర మేరకు మాత్రమే రసాయనాలు వినియోగించాలన్నారు. పంట మార్పిడి పద్ధతిని పాటించాలని ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించి పలు సమస్యలకు పరిష్కారమార్గాలను వివరించారు. సుస్థిర ఆదాయాన్ని పొందాలన్నారు. అనంతరం రైతు సహకార సంఘం ముఖ్య ఉద్దేశం రైతులకు ఎరువులుసకాలంలో అందించుట ప్రతి ఒకరైతు రూ.2000లు రిజిస్టర్ చేసుకొని భాగస్వామి కావాలని ,డోన్ కెమెరా ద్వారా వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని జిల్లా డిసిఒ శంకరాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా సహకార సంఘం అధికారి ,జి శంకరాచారి, జిల్లా ఆడిట్ అధికారి టైటాస్ పాల్ , నోడల్ అధికారి లావణ్య, సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్టర్ వీరభద్రయ్య, జిల్లా సహకార సంఘం సిబ్బంది ఏఎంసీ చైర్మన్ హరలింగం, వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ ఎం.నర్సింలు, మాజీ జెడ్పిటిసి ఎం.రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కె. శ్రీనివాస్,మాజీ ఎంపీపీ,అనంత య్యసి,మధుసూదన రెడ్డి, మాజీ అధ్యక్షులు కె.గోపాల్, నవాబుపేట మాజీ సర్పంచ్, సింగిల్, విండో డైరెక్టర్లు కె ప్రతాప్, ఆర్.వెంకటేష్ ఆంజనేయులు, నాగ అంజయ్య, ఎం కృష్ణయ్య ,కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల రైతుబంధు కోఆర్డినేటర్లు మండల అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న నాయకులు

# ఆదర్శ్ డిగ్రీ, పిజి కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్లు

**మహబూబ్‌నగర్,జూలై 16 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ్ డిగ్రీ పిజి ఎంబీఏ కళాశాల ఆవరణలో ఎస్బిఐ లైఫ్, సరాస్ ఇండియా క్లౌడ్ బాక్స్ 99 అధ్యాయంలో డిగ్రీ, ఎంబీఏ పూర్తి చేసుకున్న విద్యార్థులకు బుధవారం ప్రాంగణ నియామకాల డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా నుండి వివిధ కళాశాలల విశ్వవిద్యాలయం నుండి సుమారు 260 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్య అర్హతలు, అనుభవాలు ప్రతిభ కనబరిచిన విద్యార్థుల నుండి ఎస్‌బిఐ లైఫ్‌కు13,సారాస్ ఇండియాకు 13 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈసందర్భంగా మహబూబ్‌నగర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదర్శ కళాశాల అధ్యక్షులు ఎన్.గజ్జలయ్య మాట్లాడుతూ తమ కాలేజీలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక ప్రయోగశాలలు, మౌలిక సౌకర్యాలు ఉద్యోగ సాధనలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల కొరకు మరిన్ని క్యాంపస్ డ్రైవ్ లు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆదర్శ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల హెచ్ఓడి డా. రాక్ని జాయిస్ మాట్లాడుతూ కళాశాలలో ఇలాంటి క్యాంపస్ డ్రైవ్ లో నిర్వహించడం వల్ల విద్యార్థులకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. నైపుణ్య గల విద్యార్థులకు మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కళాశాల సంస్థ ప్రధాన కార్యదర్శి బి.రాములు, కోశాధికారి వి.అరుణ్ కుమార్ రెడ్డి, ఆదర్శ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాసరావు, ఆదర్శ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల హెచ్ఓడి డాక్టర్ రాక్ని జాయిస్, ప్లేస్మెంట్ నిర్వాహకులు, కళాశాల అధ్యాపక బృందం ఎంపికైన విద్యార్థులను అభినందించారు.




వివిధ కళాశాలల నుండి హాజరైన విద్యార్థులు

## వెల్కిచర్లను ఎస్సీ రిజర్వు చేయాలని ఎంపి డీకే అరుణకు వినతి



ఎంపి డీకే అరుణకు వినతిపత్రం సమర్పిస్తున్న వెల్కిచర్ల గ్రామ దళిత నాయకులు

**భూత్పూర్,జూలై 16,ప్రభాతవార్త :** తమ గ్రామాన్ని సర్పంచి ఎస్సీ రిజర్వు చేయాలని బుధవారం భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామానికి చెందిన దళితులు భూత్పూర్ చౌరస్తాలో మహబూబ్‌నగర్ ఎంపి డీకే అరుణకు గ్రామానికి చెందిన ఎస్సీ దళితులు వినతిపత్రం సమర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్లు గడుస్తున్నా తమ గ్రామం అధిక జనాభాను కల్గిన తమ గ్రామానికి ఎస్సీ సర్పంచి పదవి రిజర్వుగా ప్రకటించాలని దళిత నాయకులు రాము,యాదయ్య,మిద్దె చెన్నయ్య,కుమ్మెర కృష్ణయ్య,ఎన్ నర్సింహులు,తిరుపతయ్య తదితరులు ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం సమర్పించారు.

## బాలమ్మ మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం

**భూత్పూర్,జూలై 16,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోయ చెన్నయ్య మాతృమూర్తి బోయ బాలమ్మ బుధవారం ఆకస్మికంగా మృతి చెందగా, విషయం తెల్సుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి బాలమ్మ మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అన్నాసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మొహ్మద్ షాకీర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**దామరగిద్ద, జూలై 16 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలంలో నేడు 11కేవీ మద్దెల్‌బీడు లైన్ మరమ్మతు కారణంగా మద్దెల్బీడ్ మరియు దామరగిద్ద తండాలకు ఉదయం 11గం.ల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దామరగిద్ద ఏఇ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

## కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్న మంత్రి

**మక్తల్ టౌన్,జూలై 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్‌మెంట్, క్రీడలు, యువజన సర్వీసులు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేడు ఉదయం 10 గం.లకు మక్తల్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నారని ఈ కార్యక్రమానికి మైనారిటీ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఒబెదుల్లా కొత్వాల్ పాల్గొననున్నారని ఓ ప్రకటనలో తెలియజేశారు.

## నారాయణపేటలో ఉచిత వినికిడి పరీక్ష వైద్య శిబిరం ఏర్పాటు

**నారాయణపేట టౌన్, జూలై 16 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణం లక్ష్మీవేంకటేశ్వర హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఈనెల 23న వినికిడి లోపం ఉన్నవారికీ ఉచిత వినికిడి పరీక్షల వైద్య శిబిరంనిర్మించడం జరుగుతుందని హాస్పిటల్ ప్రముఖవైద్యులు, ఎండి డా.కె. గోవర్ధన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట పట్టణం నందు ఉచిత మెగా వినికిడి పరీక్షల శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుండి సా యంత్రం 8 గంటలవరకు సేవలు అందించడం జరుగుతుంద న్నారు. వినికిడి లోపం ఉన్నవారికి డా.గోపాల్, డా.ఎం.కృష్ణ య్య ఆధ్వర్యంలో అత్యాధునిక పరికరాలతో వినికిడి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారికి అందించే నాణ్యమైన పరికరాలపై రాయితీ సౌకర్యం ఉంటుందన్నారు. నారాయణపేట పట్టణ కేంద్రం,పరిసరప్రాంతాల ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9082172700 ,8328393002 లను సంప్రదించాలన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ


**టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి**

**దేవరకద్ర, జూలై 16 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ప్లానింగ్ వేసి,భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పేదవాడి సొంతింటి కలను సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారంతో, కౌకుంట్ల మండల నాయకుల ఆధ్వర్యంలో పేరూరు గ్రామానికి వచ్చిన ఇందిరమ్మ లబ్ధిదారులయిన మామిడి అరుణ కు ప్రొసిడింగ్స్ ఇచ్చి,పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ , పేరూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతలలో ఫీల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఉప్పునుంతల, జూలై 16 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల కంసానిపల్లి మార్గంలో రాయల్ ఫీల్లింగ్ స్టేషన్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, నరసింహారావు, ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు ఎడ్ల నరేష్ యాదవ్, శేఖర్ గౌడ్, మేడమోని భాస్కర్, తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

**దామరగిద్ద, జూలై 16 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన పెద్దింటి లక్ష్మమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ 50వే ల రూపాయల చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేతుల మీదుగా అందజే యడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మాట్లా డుతూ ప్రజా సంక్షేమాన్ని కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నా రు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోని అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, నాయకులు బర్ల ఆనంద్, జీకే వెంకట ప్ప, సుంగుల వెంకటప్ప, ఖాజమియా, శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

# డిజె సాంప్రదాయానికి స్వస్తి చెప్పి.. శబ్దకాలుష్యాన్ని నివారిద్దాం

- సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి
- వనపర్తి జిల్లాలో గణేష్ ఉత్సవాల ఊరేగింపుల్లో డిజె నిషేధం
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- కవులు,గాయకులు, కళాకారులను అభినందించిన ఎస్పీ



అవగాహన సదస్సుకు హాజరైన గణేష్ మండపాల నిర్వాహకులు




సిడిని ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి, జూలై16 ప్రభాతవార్త:** ప్రజలు డిజె సౌండ్ సిస్టమ్ సాంప్రదాయానికి స్వస్తి పలకాలని చిన్నపిల్లలు, వృద్ధులు, గుండెజబ్బు రోగులు, విద్యార్థుల విద్యా భ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ శబ్దాలతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధిస్తున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం లో సమావేశ భవనంలో జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులకు, డీజే యజమానులు, నిర్వాహకులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జానపద కళాకా రులు, చెక్కభజన మండలి, సాంస్కృతిక కళామండలి, భజన మండలి వివిధ కళాకారులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి గణేష్ మండపాల నిర్వా హకులకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ అధిక శబ్దతీవ్రత గల డిజె శబ్ద కాలుష్యాన్ని ఉత్సవాలు, శుభకా ర్యాలు, ర్యాలీలో ఉపయోగించడం వల్ల అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పో యినసంఘటనలు అందరికీ తెలుసనీ ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా యువ కులు ఈ డీజే సంపదాయానికి అలవాటు పడి తప్పతాగి విచ్చలవిడిగా చిందులు వేయడం ఒక ఫ్యాషన్‌గా మారిందని ఆయన వివరించారు. సాంప్ర దాయ బద్ధంగా జరగాల్సిన గణేష్ ఉత్సవాలలో డీజే సౌండ్ సిస్టమ్‌ను ఏర్పా టు చేయడం ఆనవాయితీగా మారిందని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్‌తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి.అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై వనపర్తిజిల్లా పరిధిలో గణేష్ ఉత్సవాలలో డిజేసౌండ్ మిక్సర్లు, యాంప్లి ఫయర్ బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ జిల్లా ఎస్పీ కీలక నిర్ణయం తీసుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా శబ్ద శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు ప్రజలు ప్రజాప్రతినిధులు షేర్ బ్యాండ్,సన్నాయి, డిల్లెం బల్లెం, కోలాటం, చెక్కభజన, పండరి భజన, ముత్య ప్రదర్శనలతో ఉత్సవాలు జరుపుకుంటూ శబ్దకాలుష్యాన్ని నివారిస్తూ దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో అందరూ భాగస్వాములు కావాలని పండుగలు సంప్రదాయంగా జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరు సహకరిస్తూ రాష్ట్రంలోని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ కోరారు. ఈ డీజేల నుంచి అధిక డెసిబెల్స్‌తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే (బిఎన్ఎస్) 223, 280, 292, 293, 324, బిఎన్ఎస్ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. ఈ నిషేధిత ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అదేవిధంగా మీసాల రాము కళాకారుడు రాసిన కలియుగం కలికాలం ఏమాయనో అనే పాట సీడీని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆవిష్కరించారు. మరియు కవులను, కళాకారులను ఎస్పీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డిఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ కృష్ణ, ఆత్మకూరు సిఐ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, గోపాల్‌పేట ఎస్సై నరేష్, ట్రాఫిక్ ఎస్సై సురేందర్, కవులు కళాకారులు, మీసాల రాములు, సవారయ్య, పాండురంగయ్య, ఉందేకోటి కృష్ణ, గంధం నాగరాజు, శ్యామల, ప్రసన్న రాణి, శ్రీదేవి, జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం



రాజ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, జూలై 16 ప్రభాతవార్త :** ధూప, దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కాచిగూడలోని తుల్జాభవన్‌లో బుధవారం నిర్వహించిన పంచ కుండాత్మక చండీ, కుబేర పాశుపత యాగానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.రాజ్‌కుమార్‌రెడ్డికి అర్చక సంఘం ప్రతినిధులు, పురోహితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అంతకు ముందు నిర్వాహకులు రాజ్‌కుమార్ రెడ్డి శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా అర్చక సంఘం రాష్ట్రఅధ్యక్షులు వాసుదేవచారి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ధూప, దీప నైవేద్య అర్చక సంఘ సమావేశానికి రాజ్ కుమార్‌రెడ్డి లక్ష రూపా యలు, పేటలో అర్చక సంఘం కార్యాలయం ఏర్పాటుకు 200 వందల గజాల స్థలాన్ని అందజే యడం అభినంద నీయమన్నారు.అనంతరం రాజ్‌కుమార్‌రెడ్డి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్ర మంలో అర్చక సంఘం రాష్ట్రఅధ్యక్షులు వాసుదేవశర్మ, నారాయణపేట జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్, అర్చక సంఘ సభ్యులు, పురోహితులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతపై మహిళలకు అవగాహన

**పెబ్బేరు, జూలై16 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ,జెండర్ స్పెషలిస్ట్ సలోమిలు సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో బుధవారంపెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు,గర్భిణీలకు ప్రభుత్వాల పథకాలపై మహిళా సాధికారతపై అవగా హన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్నిరకాల పథకాలు, రుణాలు,బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండా లన్నారు. ప్రభుత్వాలు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని, మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారికి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన, పీఎం జీవన్ జ్యోతి ప్రయోజనాలపై మహిళలకు అవగాహన కల్పించారు. అదే విధంగా సైబర్ క్రైమ్, మహిళల చట్టాలు, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఆర్థిక అక్షరా స్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ స్పెషలిస్టు సుమ, జెండర్ స్పెషలిస్ట్ సలోమి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

**మద్దూర్, జూలై16 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని బుధవారం విద్యార్థులచే ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ మాట్లాడుతూ మద్దూర్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థిని,విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హై స్కూల్, బాలికల హై స్కూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరిపడా వాష్ రూమ్ లేక ఇబ్బంది పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్లు వెంటనే ఫీజు రియంబర్మెంట్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించండి

### - డీఈఓను కలిసిన అజిలాపూర్ గ్రామస్తులు

**వెల్దండ, జూలై 16 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని అజిలాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు బుధవారం నాగర్‌కర్నూల్‌లో జిల్లా విద్యాధికారి రమేష్‌ను అజిలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ ఏడాది నుంచి 8వ తరగతికి అప్‌గ్రేడ్ చేయడంతో విద్యాబోధన కోసం తెలుగు, ఇంగ్లీష్, సైన్స్, హిందీ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, వెంటనే నలుగురు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. డీఈఓను కలిసి వినతి పత్రం అందించిన వారిలో పాఠశాల చైర్మన్ కేశమోని పద్మ, గ్రామస్తులు సిద్ధగోని రమేష్ గౌడ్, కేశమోని కృష్ణయ్య గౌడ్, కొప్పుకృష్ణయ్య, కర్పూర్ కుమార్, కొప్పుల రామస్వామి, కొప్పుల యాదయ్య, వెంకటయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.



డీఈఓకు వినతి పత్రం అందజేస్తున్న అజిలాపూర్ గ్రామస్తులు

## బిజినేపల్లిలో స్వచ్ఛందంగా బంద్

**బిజినేపల్లి, జూలై16 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ పితామ హుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపైదాడి దుర్మార్గం అని దళితబహుజన ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో ఖండి ంచారు. లింగసానిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహంపై దాడికి నిరసనగా బుధవారం తలపెట్టిన బిజినేపల్లి బంద్‌లో నిరసనగా ర్యాలీలు నిర్వహించారు. వ్యాపార సంస్థలు ప్రైవేటు ప్రభుత్వ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ కు పిలుపునిచ్చారు. దళిత బహుజన రాష్ట్ర నాయకులు మంగి విజయ్ మాట్లాడుతూ భిన్న జాతులు, సంస్కృతులకు నిలయంగా ఉన్న భారతీయ సమా జంలో సమై ఖ్యతకు విఘాతం కలిగించే విధంగా మనువాదు లు ప్రయత్నిస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా భారత దేశ పౌరులందరు శాంతి,సామరస్యంతో తమ జీవితాలను సుఖంగా గడుపుతుంటే సమాజంలో మతోన్మాదులు చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అణగారిన వర్గాల కోసం సమాన హక్కుల కోసంకుల వ్యవస్థకు వ్యతిరేకం గా పోరాడిన అంబేద్కర్ విగ్రహాలపై దాడి చేస్తూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేస్తున్నారని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలు, వెనుకబడ్డ జాతులు ఐక్యంగా ముందుకు సాగి తమ రాజ్యాన్ని సాధించుకునే దిశగా అడుగులు వేయాలని కోరారు. విగ్రహంపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళిత సంఘం



బిజినేపల్లిలో నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు



లింగసానిపల్లిలో అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

నాయకులు గూట విజయ్ మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేక శక్తులు కూడగట్టుకునిదేశంలో ఇలాంటి దుర్ఘటనలకు పాల్ప డడం సిగ్గుచేటు అన్నారు. భారత రాజ్యాంగ పితామహుడిపై దాడి చేయడం అంటే అణగారిన వర్గాలపై దాడి చేసినట్లుగా భావించాలన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఎస్పీలను ఆదేశించి నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పా టు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా ప్రత్యేక కార్యచరణను ప్రకటించనున్నట్లు వివరించారు. అనంతరం ప్రజా సంఘాలు కుల సంఘాల ఆధ్వర్యంలో లింగసానిపల్లి గ్రామంలో అంబే ద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో నాగార్జున,దశరథం, మద్దిలేటి కళ్యాణ్, మంగి విల్సన్, బొట్క చంద్రశేఖర్, రాములు, సత్యశీలసాగర్, శంకర్ గౌడ్, లక్ష్మయ్య, అజీజ్, వెంకటయ్య, నరేందర్‌గౌడ్, పృధ్వీరాజ్, రామ్ చందర్, మహమూద్ ఖాన్, చెన్నయ్య, ఉషన్న బాలస్వామి ,శ్రీను, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైన్స్, గణితం అంటే భయం తొలగాలి

- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ కోయ వెంకటేశ్వరరావు

**కల్వకుర్తి, జూలై 16 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్సు మరియు శాస్త్రీయత అలాగే గణితంలో మెల కువలు అనే అంశాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి విద్యా ర్థులకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ కోయ వెంకటేశ్వర రావు అవగాహన కల్పించారు. సులువుగా గణితం చేయడం... గణితం అంటే భయం పోగొట్టడం.. తదితర అంశాలను కూలంకషంగా తగిన ఉదాహరణలతో వివరించి విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ కోయ వెంకటేశ్వరరావు మరియు గణిత నిపుణులు చంద్రయ్య నల్లగొండ జిల్లా జీవీ సభ్యులు కరీం, జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు చంద్రశేఖర్‌కార్యదర్శి నెహ్రుప్రసాద్‌లు ఈ కార్యక్రమం లో పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు. గ్రామ పెద్దలు తలు



అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ కోయ వెంకటేశ్వరరావు

సాని కిషోర్ సమకూర్చిన గణితం సులువుగా రావడానికి క్యాలిక్యు లేటర్ గేమ్స్ అనే పుస్తకాలను 200విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, శ్రీనివాసులు, శ్యామల దేవి, ఆనందరెడ్డి, నారాయణగౌడ్, నరసింహ, పాండు, యాదయ్యగౌడ్, నరసింహగౌడ్, మన్సూర్, ప్రభావతి, మహేష్, జైపాల్, దాసు, విద్యార్థులు పాల్గొన్నారు.



సిమెంట్ వితరణ చేస్తున్న దృశ్యం

## హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి సిమెంట్ వితరణ

**కల్వకుర్తి, జూలై 16 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని లింగసానిపల్లి గ్రామ హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ను కలిసి కోరారు. ఆలయ పునర్ని ర్మాణానికి తన వంతుగా సిమెంట్‌ని అందజేస్తానని తెలియజేసి బుధవారం ఆలయ నిర్మాణానికి 100 బస్తాల సిమెంట్‌ను అందిం చారు. ఆలయ పునర్నిర్మాణానికి సిమెంట్ బహుకరించిన ఉప్పల వెంకటేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ బృందం సభ్యులు గణేష్, లింగసానిపల్లి గ్రామ పెద్దలు రాములు, కిరణ్, శేఖర్ రెడ్డి, పరశురాములు, భీమయ్య, సత్యం,శ్రీను,శంకర్, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వరావు, రొడ్డ వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏడిఆర్‌గా డాక్టర్ టాటా రాంప్రకాష్

**బిజినపల్లి , జూలై 16 ప్రభాతవార్త:** పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నూతన ఏడిఆర్‌గా డా. టాటా రామ్ ప్రకాష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో 2000 సంవత్సరం 2010 సంవత్సరం వరకు పాలెం ప్రాంతీయ పరిశోధన స్థానంలో భూసార శాస్త్రవేత్తగా పనిచేశారు. 2011నుండి తిరిగి ఆయన ప్రొ॥ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని కలుపు నియంత్రణ విభాగంలో పనిచేశారు. ఏడిఆర్‌గా డా. టాటారామ్ ప్రకాష్ మాట్లా డుతూ వ్యవసాయంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రైతాంగానికి అందించేలా కృషి చేస్తానని తెలిపారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతాంగానికి ఎప్పటికప్పుడు వ్యవసాయ సమాచా రాన్ని తెలియపరుస్తూ వ్యవసాయంలో దిగుబడులు పొందేలా తోటి శాస్త్రవేత్తలతో ఎప్పటికప్పుడు రైతాంగానికి అండదండగా ఉంటామని వివరించారు. ఈ ప్రాంతంలోని రైతాంగం వ్యవసాయంలో అటు పోట్లను అధిగమించేందుకు ఎప్పటికప్పుడు నూతన వ్యవసాయ విధానాలను అనుసరించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం పొందే విధంగా పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలను సంప్రదించాలన్నారు.

## స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి

### సీఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యుడు పుట్ట ఆంజనేయులు

**పెబ్బేరు, జూలై16 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం వర్కర్లు, ఐకేపీ, వీవోఏ, ఆర్పీ, తదితర రంగాలకు చెందిన వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని సీఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యుడు పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం పెబ్బేరు ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయనమాట్లాడారు. మొట్టమొదటిసారి పెబ్బేరులో నిర్వహించిన 4వ జిల్లా మహాసభలను విజయవంతం చేసిన కార్మికులందరికీ ఆయన కృతజతలు తెలిపారు. మహాసభల సందర్భంగా 9 అంశాలపై తీర్మాణాలు చేసి ఆమోదించినట్లు తెలిపారు. స్కీం వర్కర్లను కార్మికులుగాగుర్తించి వారికిపీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూ టీ పెన్షన్, తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని మొదటి అంశంగా తీర్మాణించారు. కనీస వేతనాలు అన్ని రంగాల కార్మికులకు రూ.26వేలు ఇవ్వాలని, ఏబీడీ కంపెనీలో పనిచే స్తున్న హమాలీలకు పాత పేరుపైనే కొనసాగిస్తున్నారని, జిల్లా లేబర్ ఆఫీసరుకు దరఖాస్తు చేసుకున్నా.. ఆ అధికారి ఆ కంపె నీకి అమ్ముడుపోయి పేరును మార్చడం లేదని వాపోయారు. ఏబీడీ కంపెనీలో మహిళ్ళా కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయడంలేదని, కనీస సౌకర్యాలు కూడా లేవని, లేబర్ చ్టాలను కూడా అమలు చేయాలని చెప్పారు. వలస కార్మికులకు అంత రాష్ట్ర చట్టాన్ని అమలు చేయాలని, వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి రోణ కల్పించాలని కోరరు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు మాండ్ల రాజు, ఆర్.ఎన్. రమేష్, నిక్సన్, ఉషన్న, రాము, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు

## కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి

- మాజీ ఎంపీటీసీ యెన్నం విజేందర్‌రెడ్డి

**వెల్దండ, జూలై16 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో ప్రతి రోజు రాత్రనకా, పగలనకా విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎంపీటీసీ యెన్నం విజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా యెన్నం విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కరెంటు ఎప్పు డు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, విద్యుత్ అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లిన పేద చెవిన పెడుతున్నారుతప్ప సమస్యను పరిష్కరించలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం చేసుకునే రైతు పొలాల దగ్గరికి వెళ్లికరెంటు కోసం ఎదురుచూసే పరిస్థితి దాపురించిందని, ఇంటి అవసరాల కోసం వాడుకునే విద్యుత్తు నిత్యం పోతు వస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దుయ్య బట్టారు. పరిస్థితి ఇలానే ఉంటే రైతులు ప్రజలతో కలిసి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడిస్తామని, ప్రభుత్వం, విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరించాలని అన్నారు.

## భూత్పూర్ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల కోల్డ్‌వార్

మొదటి పేజీ తరువాయి భాగం..

మీడియా వేదికలుగామారుస్తున్నారేమోనన్న అనుమానాలు ప్రతి ఒక్కరిలో నెలకొన్నాయి.రెండు మూడు పర్యాయాలు మీడియా సమావేశాలు నిర్వహించిన కాంగ్రెస్,బీఆర్ఎస్ అధ్యక్షులు తాజాగా బహిరంగ చర్చ వైపు తమ దృష్టిని సారించారు.ఇది ఒకందుకు మంచిదే అయినా చర్చాస్థలాన్ని మాత్రం ఇదమిత్తంగా ఏ ఒక్కరూ పేర్కొనకపోవడం గమనార్హం.ఇకనైనా అధికార,ప్రతిపక్ష పార్టీల నేతలు వ్యక్తిగత దూషణలు మాని ఇరుపక్షాలు ఓటరు దేవుళ్లయిన ప్రజలముందు తమ అభివృద్ధిని బయటపెడితే వాస్తవాలు కొన్న యినా బహిర్గతమయ్యే అవకాశాలున్నాయని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.ఆ దిశగా వారు అడుగేస్తారని ఆశిద్దాం.

## అనుమతుల పేరుతో అక్రమ ఇసుక రవాణా

మొదటి పేజీ తరువాయి భాగం..

అక్రమఇసుక రవాణా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మరియు ఇందిరమ్మ ఇండ్ల కోసం అనుమతులు తీసుకొని ఆన్లైన్ ధర కంటే తక్కువ రేటుకు ఇసుకనురవాణా చేయడం లేదని, ఇందులో అలాంటప్పుడు రెవెన్యూఅధికారులు అనుమతులు ఇవ్వడం ఎందు కు ఇందులో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి ఎలాంటి లబ్ధి జరగడం లేదని,కేవలం అక్రమంగా ఇసుకరవాణా చేస్తున్న నాయ కులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ అక్రమ ఇసుక రవాణను కారులోపల పోతే రానున్న రోజులలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతా మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్య దర్శి సిలివేరు సైదులు, జిల్లా నాయకులు చింతకుంట్ల సైదులు, వెంకట్ గౌడ్, ఇతరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

మొదటి పేజీ తరువాయి భాగం..

బ్యాగును తీసుకుని పరారయ్యారు. జరిగిన ఘటనపై షాప్ యజ మాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు అయిన బోగిరి రవిని పోలీసులు పట్టుకు న్నారు.నిందితుడిని నుంచినగదు,వెండిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.అయితే ఈదొంగతనం కేసులో మిగతా ముగ్గు రు పరారీలో ఉన్నట్లు వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు సిఐ తెలిపారు. ప్రధాన నిందితుడు రవి గతంలో కూడా పిక్ పాకెటింగ్ దొంగతనాల కేసుల్లో జైలుకెళ్ళి నట్లు విచారణలో వెల్లడైందని,ఇతడు తన స్నేహితులతో ముఠా గా ఏర్పడి నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఆస్తులను రక్షించుకోవడంలో అప్రమత్తంగాఉండాలని అనుమానా స్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ తెలిపారు. కేసును ఛేదించిన పోలీసులను ప్రత్యేకంగా సిఐ అభినందించారు.ఎస్సై నాగశేఖర్‌రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మురుగునీటి సమస్యను పరిష్కరించాలి

**బిజినేపల్లి, జూలై 16 ప్రభాతవార్త:** నందివడ్డెమాన్ గ్రామంలో నుండి నాగర్ కర్నూల్ వెళ్లే రహదారిలో ప్రధాన రోడ్డుపై మురు గునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు తహసీల్దార్ మునిరొద్దీన్‌కు వినతిపత్రం అందించారు.గత కొంతకాలంగా మురు గు కాలువలు నీటితో నుండి ప్రధాన రోడ్డుపై పారడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని తెలిపారు. గ్రామం నుండి జిల్లా కేంద్రానికి ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలతో పాటు, పంట పొలాలకు వెళ్లే రైతులు మురుగునీటి వెంట నడవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మురుగునీటి కాలువను సరిచేసి గ్రామస్తుల కష్టాలను తీర్చాలని కోరారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**నారాయణపేట టౌన్, జూలై 16 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ పోలీసు లు వాహనదారులకు బుధవారం ఓల్డ్ బస్టాండ్ వద్ద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తేనే ప్రాణాలను రక్షించవచ్చు అన్నారు. ఒక చిన్న తప్పు, ఒక జీవితాన్ని బలిగొంటుందన్నారు. హెల్మెట్ ధరించడం ద్విచక్ర వాహనదారులకు తప్పనిసరి అన్నారు.ఓవర్ స్పీడ్,తప్పు దారుల్లో డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం అన్నారు. మైనర్ డ్రైవింగ్ పూర్తిగా నిషేధం ఫోన్ వాడుతూ వాహనం నడపకూడదన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలని మద్యం సేవించి వాహనం నడపరాద న్నారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదు, పరిమిత వేగంలో వాహనా లను నడపాలన్నారు. సూచనలు పాటించి వాహనదారులు సురక్షితంగా వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, ప్రజలు, వాహనదారులు పాల్గొన్నారు.

## పాము కాటుకు వ్యక్తి మృతి

**చిన్నంబావి, జూలై 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోలోని కొప్పు నూరు గ్రామంలో అగన్నగారి శ్రీనివాస్ రెడ్డి (46) బుధవారం సాయంకాలం పశువులకు గడ్డి వేస్తుండగా ప్రమాదవశాత్తు పాము కరవడం జరిగింది. అది గమనించిన కుటుంబ సభ్యులు కొల్లాపూర్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ పరిస్థితి విషమిం చడంతో నాగర్ కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. హాస్పిటల్ లో చికిత్స ప్రారంభించబోతున్న క్రమంలో శ్రీనివాస్ రెడ్డి చనిపోవడం జరిగింది. ఇతనికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడం జరిగింది. గ్రామంలో విషాదం అలుముకున్నాయి.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ

**నారాయణపేట టౌన్, జూలై 16 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని 6వవార్డు బిసికాలనీలో బుధవారం చిట్టెం మాధ వరెడ్డితో బాటు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లునిర్మాణంలో పనులనువేగవంతం చేయాలన్నా రు. ఇంటి నిర్మాణంకోసం ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు లక్షల రూపాయలు నిర్మాణాన్ని బట్టి లబ్ధిదారునికి మూడు విడతల్లో అందజేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసంముగ్గు వేసిన వారిలో 6వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్ కుమార్, శిరిగిరి వెంకటేష్, సిరిగిరి శ్యామ్, గోపాల్, వార్డ్ ఇంఛార్జి బోయ శారనప్ప, ఆనంద్‌తో బాటు తదితరులు ఉన్నారు.

## వడ్డీ లేని రుణాలతో ప్రోత్సాహం

మొదటి పేజీ తరువాయి భాగం..

చేయడం జరిగింది. మహిళలు తమకిష్టమైన రంగాల్లో వ్యాపారం చేసుకోడానికి ముందుకు వస్తె ప్రభుత్వం బ్యాంకు రుణాలు ఇప్పించి ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షతవహించిన పి.డి.డీఆర్డిఒ ఉమాదేవి వనపర్తి జిల్లాలో మహిళా సాధికారితకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులకు ఇకనుండి ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు బీమా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా లోన్ భీమా సైతం కల్పించడం జరిగింది.లోన్ తీసుకున్న మహిళాచనిపోతే లోన్ మాఫీ అవుతుందన్నారు. అనంతరం మండల సమాఖ్య నుంచి 5 మంది ఉత్తమ మహిళా సంఘాల సభ్యులకు సన్మానం చేశారు. 2025,26 సంవత్సరానికి వడ్డీ లేనిబ్యాంకు రుణాలు రూ.8.30 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు ఇచ్చారు. మండల మహిళా సంఘాలకు ప్రమాద బీమా, లోన్ భీమా చెక్కు రూ.2.38 లక్షల చెక్కును, కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి రూ. 6529903 చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, మాదాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రశాంత్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పావని, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మండల సమాఖ్య అధ్యక్షులు చెన్నమ్మ, జయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి భాగం..

తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన భూమి పూజ చేసే పనులను ప్రారంభించారు. పెబ్బేరు పట్టణం దినదినాభివృద్ధి చెందుతుందని,దానిని దృష్టిలో ఉంచుకొనిత్వరలో ఆర్డీవో ఆపీసు, పోలీసు సర్కిల్ ఆఫీసును కూడా తీసుకొస్తున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, డిఎంహెచ్ఒ శ్రీనివాసులు, పెబ్బేరుమండలం బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు రంజిత్ కుమార్, కిసాన్‌సెల్ అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి,సురేందర్‌గౌడ్, గంధం రాజశేఖర్, మైనార్టీ అధ్యక్షులు షకీల్, దయాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, పాతపల్లి సర్పంచ్ రవీందర్,వెంకటేష్ సాగర్,నాయుడు, పెబ్బేర్ పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

పర్యటన ప్రారంభం నుండి పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణం వరకు ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జటప్రోల్ గ్రామంలో ముఖ్యమంత్రి ప్రారంభించబోయే అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన సంబంధిత శాఖలకు దిశానిర్దేశం చేస్తూ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని విభాగాలు సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి, పర్యటనను విజయవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్‌మెట్‌కు అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

**చిన్నంబావి, జూలై 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోనీ పెద్దదగడ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. ఆమె పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రురాలి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు.దీనితో రూ.45,000సేకరించిన నగదును భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా ఆమెకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మౌనిక,ముని, పృధ్వి, గిరి, సోను, బాలకృష్ణ ఉన్నారు.

## నాగంపల్లి భీంపురం రోడ్డు పనులు ప్రారంభం

**మద్దూర్, జూలై 16 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని భీంపురం నాగంపల్లి రోడ్డు పనులను బుధవారం సింగిల్ విండో చైర్మన్ జి.నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీన్పురం నుంచి నాగంపల్లి వరకు ఒక్క కిలోమీటర్ వరకు ఒక కోటి ..60 లక్షల రూపాయల బడ్జెట్ తోని ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్, హనుమంత్, బర్ల చిన్న మల్లికార్జున్, కుక్కల బాలరాజ్, లక్ష్మణ్, గణపతి చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిట్టెంపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

**మక్తల్ టౌన్, జూలై 16 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బిఆర్ ఎస్ నాయకులు ఖండించారు. గతంలోపార్టీలో ఉంటూ రామ్మోహన్ రెడ్డి దగ్గర ఉన్న వారంతా ప్రస్తుతం ఏఏ స్థాయిలో ఉన్నారో మాకు అందరూతెలుసని చిట్టెం రామ్మోహన్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని మండిపడ్డారు. ఇప్పటివరకు ఎన్ని చెరువులకు నీళ్ల నింపారో లెక్క చెప్పకుండా మహిళలకు ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ అవసరం లేని వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పై స్వార్థపూరితంగావ్యాఖ్యలు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఖండించారు. మక్తల్ అభివృద్ధి చిట్టెం రామ్మోహన్ రెడ్డి హయాంలోని అభివృద్ధి చెందిందని తెలిపారు. పద్దెనిమిది నెలల్లోనే అన్ని మేమే చేశామని కాంగ్రెస్ నాయకులు చెబుతుంటే ప్రజలు నమ్మశక్యంలో లేరని మీరే అబద్ధపు మాటలాడి ప్రజలను మోసం చేసే విధంగా మీ మాటలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మక్తల్ టౌన్ అధ్యక్షులు జుట్ల హనుమంతు, మాజీ మార్కెట్ చైర్మన్‌లు నరసింహ గౌడ్, రాజేష్‌గౌడ్ అన్వర్ హుసేన్, మహ్మద్,మన్నన్ ,మాగనూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుతారి రవి, శ్యామ్, భైరంపల్లి అధ్యక్షులు పురుషోత్తం గౌడ్, బస్వరాజ్ హనుమంతు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర మల్లయ్యకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**రాజాపూర్, జూలై 16 ప్రభాతవార్త:** "కుక్కల దాడిలో 15 మేక పిల్లల మృతి చెందిన విషయం తెలుసుకుని ఎమ్మెల్యే జనంపల్లిఅనిరుధ్ రెడ్డి బుధవారంమల్లయ్యకు రూ.25 వేలఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అందజేశారు. ఈ 'దారుణ ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి రైతుకు వ్యక్తిగతంగా పరామర్శ, తక్షణ సాయం అందజేశారు. రాజపూర్ మండలం లోని కుచ్చరక్కల్ గ్రామంలో 15 మేక పిల్లలు కుక్కల దాడిలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గ్రామానికి చేరుకొని బాధిత రైతు మల్లయ్యను పరామర్శించారు.


## బీసీ ముఖ్యమంత్రిని చేసే దమ్ము కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఉన్నదా?

■ బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు బోడిగెలి శ్రీనివాస్



**నారాయణపేట టౌన్, జూలై 16 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల రిజర్వేషన్ల పేరుతో మరో సారి బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను బీఎస్పీ స్వాగతిస్తుందన్నారు. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసే దమ్ము ఉన్నదా అంటూ ప్రశ్నించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తేవడం కాదు అసెంబ్లీ,పార్లమెంటులో వారి జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. కేవలం ఎంపిటీసీ,సర్పంచులకే బీసీలను పరిమితం చేసి చట్ట సభల్లో బీసీల స్థానాలను ఆదిపత్య కుల పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కబ్జా చేసి తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ, పార్లమెంటుకు ఆధిపత్య కులాలు పోవాలె, స్థానిక సంస్థల్లో బీసీలు ఉండాలా కాంగ్రెస్ చెప్పే సామాజిక న్యాయం ఇదేనా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆధిపత్య కులపార్టీలైన కాంగ్రెస్,బీఆర్ఎస్, బీజేపీ పార్టీలనునమ్మి మోసపోవద్దని,అన్నివర్గాలకు సామాజిక న్యాయం, జనాబా నిష్పత్తి ప్రకారం సీట్లు కేవలం బీఎస్పీ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ జుట్ల నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య,జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్,జిల్లా ఈసీ మెంబర్ అశోక్,మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య,జిల్లా నాయకులు బస్వరాజ్, పేట అసెంబ్లీ కోశాధికారి రమేష్, బీఎస్పీ నాయకులు గౌతం, ఆంజనేయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన బీజేపీ జిల్లా నేతలు




**నారాయణపేట ప్రతినిధి, జూలై 16 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కోర్టు లో జరిగిన బిజెపి రాష్ట్ర రథసారథికి న్యాయవాదుల సన్మాన కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా బిజెపి నాయకులకు అందిన పిలుపు మేరకు బుధవారం పాల్గొని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు తో పాటు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ జిల్లా ఒబీసీ మోర్చా అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య చారి, పేరపళ్ల హైకోర్టు న్యాయవాది ఆకుల జనార్దన్, ఎక్లాస్‌పూర్ భోన్సు లే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలి

■ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, హాజరైన అధికారులు



**వనపర్తి, జూలై 16 ప్రభాతవార్త:** భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో తహశీల్దార్ల, డిటీలు, ఆర్ఐ, ఆపరేటర్లతో రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు పరిష్కారమయ్యాయి ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఆగస్టు 15 నాటికి ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్ లేకుండా చూసుకోవాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. అందువల్ల వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేసుకొని అవసరమైన వారికి వెంటనే నోటీసులు పంపించాలని సూచించారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సి ఉందిగా సూచించారు. చాలా దరఖాస్తులు తహసిల్దార్ లాగిన్‌లోనే పరిష్కరించవచ్చని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ లాగిన్‌కు పంపించాల్సింది ఆర్డీఓకు మిగిలినవి కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు.అన్ని దరఖాస్తులకు తప్పకుండా రికార్డులు పెట్టాలని, ఒకవేళ ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి ఉంటే స్పీకింగ్ ఆర్డర్ ద్వారా తిరస్కరించి దరఖాస్తు దారుకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులను పరిష్కరించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం,తహసిల్దార్లు, డిటీలు, ఆర్ఐ, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

- ◆ విద్యలో 26వ స్థానంలో తెలంగాణ
- ◆ రానున్న పదేండ్లలో వన్‌ట్రిలియన్ ఎకానమీగా రాష్ట్రం
- ◆ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా
- ◆ జిల్లాలో పలు పాఠశాలల సందర్శన
- ◆ కలెక్టర్, జిల్లా మండల విద్యాధికారులతో సమీక్ష



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై16, ప్రభాతవార్త:** విద్యార్థులకు. నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకుప్రభుత్వం అన్ని మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల లను సందర్శించి మౌలిక వసతులు, విద్యార్థుల ఎన్‌రోల్మెంట్, పదవ తరగతి ఫలితాలు,బోధనా పద్ధతులు పరిశీలించారు. అనంతరం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా డి.ఈ.ఓ లు,ఎం.ఈ.ఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు,సెక్టార్ అధికారులతో విద్యార్థుల ఎన్‌రోల్ మెంట్,ఎస్.ఎస్.సి.లో ఫలితాలు, కె.జి.బి.వి, మోడల్ స్కూల్‌లలో ఎస్.ఎస్.సి.ఫలితాలు సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే,యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్, పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండికేటర్స్ గణాంకాల సర్వే ప్రకారం 2021లో భారత దేశంలోని రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లో నాణ్యమైన విద్యలో 36వ స్థానం నుంచి 2024లో పది స్థానాలు మెరుగుపడి 26వ స్థానానికి చేరుకున్నట్లు,ఇంకా మెరుగుపరచాలని తెలిపారు. రానున్న పది సంవత్సరాల్లో వన్ ట్రిలియన్ ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతున్నందున ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుండి పాఠశాలల్లో సౌకర్యాల కల్పన కు నిధులు విడుదల చేస్తున్నట్లు,విద్య ప్రగతిలో ప్రభావం కనిపించాలని అన్నారు. ఉన్నత విద్యార్హతలు, మంచి సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్నందున పేద కుటుంబాలు ఎక్కువ ఖర్చుతో ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని అన్నారు. కేవలం జిల్లాలో పదవ తరగతి ఫలితాలు చూడకుండా ప్రతి మండలం,పాఠశాల,టీచర్,విద్యార్థివారీగా విశ్లేషించాలని, ఫలితాలు మెరుగు పరచి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఫలితాల్లో సబ్జెక్ట్ వారీగా పరిశీలించి ఏ సబ్జెక్ట్‌లో వంద శాతం ఫలితాలు రాని సబ్జెక్ట్ టీచర్లలకు క్లస్టర్ స్థాయిలో శిక్షణ ఇవ్వాలని సూచించారు.మండల విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి గుర్తించిన లోపాలు వెంటనే 10,15 రోజుల్లో సరి చేసుకోవాలని తెలిపారు.క్లస్టర్ స్థాయిలో చేసిన తీర్మానాలు అమలు చేసే బాధ్యత ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులదే బాధ్యత అన్నారు. విద్యార్థుల సంఖ్య ప్రకారం టీచర్ నిష్పత్తి ఉండాలని అన్నారు జిల్లాల వారీగా గత సంవత్సరం, ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ సమీక్షించారు. విద్యార్థులను ఎన్ రోల్ మెంట్ యుడైస్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని అన్నారు. ఇందుకు ఆధార్ లేకుంటే మండల ఆధార్ సెంటర్ ద్వారా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్ అయిన విద్యార్థులు. తిరిగి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా వనపర్తి జిల్లాలో,కొత్తకోట మండలంలో ఎన్‌రోల్‌మెంట్ పెరగడంపై ఆమె విద్యా శాఖ అధికారులను అభినందించారు. ఎన్‌రోల్‌మెంట్ పెరిగిన పాఠశాలల్లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేసే యోచన ఉందని అన్నారు. మూతపడి తిరిగి ఓపెన్ అయిన పాఠశాలలకు 2లక్షల గ్రాంట్‌స్టడీ మెటీరియల్, పెయింటింగ్,తదితర అవసరాలకు అంద చేస్తున్నట్లు తెలిపారు. ఎస్.జి.టి.లు అదనంగా ఉన్న వారిని ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి డిమాండ్ అనుసరించి రెసిడెన్షియల్ పాఠశాలలలో ఆరో తరగతిలో ప్రవేశం పొందడానికి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లుతెలిపారు.రెసిడెన్షియల్, మోడల్, కె.జి.బి.వి విద్యార్థులకు నీట్, జె.ఈ.ఈ,ఎం.సెట్ లో ఖాన్ అకాడమీ, పిజిక్స్ అకాడమీతో అవగాహనచేసుకుని వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### జడ్చర్లలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



జడ్చర్లలో ల్యాబ్ ప్రారంభిస్తున్న యోగితారాణా, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల కేంద్రంలోని కావేరమ్మపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఐ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్‌ను యోగితా రాణా, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డిహాజరై, ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం భవిత (ప్రత్యేక అవసరాల గల పిల్లల వనల) కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న పిల్లల వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం వేగంగా డిజిటలైజేషన్ వైపు సాగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులూ ఈ పోటీ ప్రపంచంలో ముందంజ వేయాలంటే సాంకేతిక విద్య చాలా అవసరమని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ శిక్షణల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని, ప్రతి పాఠశాల సాంకేతిక అభివృద్ధికి వేదిక కావాలన్నారు.

# సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి

■ సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్




వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జ్

**నారాయణపేట ప్రతినిధి, జూలై16 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని బోరం బావి దగ్గర ఉన్న వృద్ధాశ్రమంచ బాలసదనం హోమ్‌ను సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ బుధవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఓల్డేజ్ హోమ్‌లో ఉన్న వారి హాజరు పట్టికను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలనిన్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి వృద్ధులని ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హోమ్‌లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకు, చిల్డ్రన్స్‌కి ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంబడే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు.రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగునీరు, పరిశుభ్రత, రిజిస్టరులను, సీసీటీవీ ఫుటేజ్‌లను, మూవ్మెంట్‌రిజిస్టర్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదాతగిన రిజిస్టర్లు చూశారు.వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్‌లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్‌గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు.ఎప్పటికప్పుడుటాబ్లెట్స్, సిరఫ్‌లు ఎక్స్‌పైరీ డేట్ చూసారు. బెడ్‌షీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్‌గాఉంచాలని సిబ్బందికి ఆదేశించారు.సొంత బంధువులుగాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా తమ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి వృద్ధులకు కొత్త బట్టలు పండ్లు చిన్నారులకు అరటిపండు,జమ, ఆపిల్ పండ్లు,బిస్కెట్ ప్యాకెట్స్‌లను అందజేశారు.సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలంగనుక అన్ని విధాల24 గంటలు అందుబా టులోఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఇంటి వాళ్ళమాదిరి చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో సిడబ్ల్యూసి మెంబర్లురాధా,కరిష్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పెబ్బేరు మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే అసహనం

**సమీక్ష సమావేశంలో సరైన సమాధానం చెప్పని అధికారులు**



మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు, జూలై16 ప్రభాతవార్త:** పెబ్బేరు, వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన బాధితుల వివరాలపై మేనేజర్ గణేష్ బాబును వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వివరాలు అడగడంతో సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేత సమాధానాలు చెప్పడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. 84 మంది బాధితులకు న్యాయం చేయాల్సి ఉండగా ఇప్పటిదాకా ఏ కొలతల్లో ప్లాట్లు కేటాయించాలనే దానిపై కూడా అవగాహన కనపడకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహంవ్యక్తం చేశారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వేయాల్సిన రోడ్లకు నాలుగు నెలల కిందటే ప్రపోజల్స్ వచ్చిఎస్టిమేషన్లు తయారైనా కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదని ఈ విషయం ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకపోవడంతో ఏఈ చంద్రశేఖరును మందలించారు. బాధ్యులైన కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి వారం రోజుల్లో పనులు స్టార్ట్ అయ్యేలా చూడాలని అదేశించారు. ఏ సమస్య గురించి అడిగిన మున్సిపల్ అధికారుల వద్ద సరైన సమాధానాలు రాకపో వడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.పాత జాడ్యంవదలకపోతే అధికారులపై సీరియస్ యాక్షన్ ఉంటుందని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేయించడానికి రెడీగా ఉందని, పనుల వెంట పరిగెత్తి అభివృద్ధికి సహకరించాలి కాని,అధికారులు ఇంత దరిద్రంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలో నీటి సౌకర్యం, వీధిలైట్లు మురికి కాలువలు,చెత్త సేకరణ లాంటి పనులలో జాప్యం రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుశ్రీనివాస్‌గౌడ్,పట్టణఅధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు రంజిత్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సురేందర్ గౌడ్, గంధం రాజశేఖర్, మైనార్టీ అధ్యక్షులు షకీల్, దయాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, పాతపల్లి సర్పంచ్ రవీందర్, వెంకటేష్ సాగర్, నాయుడు, పెబ్బేర్ పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, పెబ్బేరు మున్సిపాలిటీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయకుల స్వామి ఆలయ ప్రసాదం కౌంటర్ కోసం టెండర్ ఆహ్వానం

**జడ్చర్ల, జూలై16, ప్రభాతవార్త:** శ్రావణ మాసంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న శ్రీ రంగనాయకుల స్వామివారి పెద్దగుట్ట మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రత్యేకంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా గుడి ప్రసాదం, ఇతర సంబంధిత సేవల కోసం ఓపెన్ టెండర్ నిర్వహించనున్నట్లు శ్రీరంగనాయకుల స్వామి దేవాలయం పెద్దగుట్ట అధ్యక్షుడు కాల్వ రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆలయ పరిరక్షణ కమిటీ,పట్టణ ప్రముఖుల సమక్షంలో, హనుమాన్ గుడి పాతబజార్, బాదేపల్లి టెండర్ లో పాల్గొనదలచిన టెండర్‌దారులురూ.10,000 డిపాజిట్ మొత్తాన్ని ముందుగా చెల్లించాలని సూచించారు. టెండర్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఆలయ పరిరక్షణ కమిటీ సమక్షంలో నిర్వహించబడుతుందని,మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.

## కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

**జడ్చర్ల, జూలై16, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల టిఎస్ కేసి ఉమీద్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న బాలికల కోసం కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం, శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. సుకన్య మాట్లాడుతూ ఉమీద్ స్వచ్ఛంద సేవాసంస్థ వారుబాలికల చైతన్యం కోసం నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను, కెరీర్ గైడెన్స్ తరగతులను అందరూ ఉపయోగించుకొని భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని తెలియజేశారు. స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఫస్ట్ లీప్, కెరీర్ రెడినెస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ తమ కళాశాలలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఉమిద్ వారితో ఎంఒయు ఏర్పాటు చేసుకొనిమరిన్ని ఉపయుక్త కరమైనశిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు. సంస్థ తరఫున కృప, అవుట్రిచ్ మేనేజర్ అఖిల సీనియర్ ప్రోగ్రాం ఫెసిలిటేటర్, శిరీష ప్రోగ్రాంఫెసిలిటేటర్‌గా వ్యవహరించారు.కార్యక్రమంలో విద్యార్థులకు కరి కులం వీటై మరియు రెసుమె ప్రిపరేషన్ ఏవిధంగా చేయాలి రెసుమె ప్రిపరేషన్‌లో తీసుకోవలసిన జాగ్రత్తలు లక్ష్యం నిర్దేశానికైపాటించవలసినఅంశాలపై విద్యార్థులకు శిక్షణను అందించారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నర్మదా, టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మి, టీఎస్ కేసి మెంటర్ వీర ప్రతాప్, ఇతరఅధ్యాపక బృందంవిద్యార్థినులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన రైతన్నలు

మొదటి పేజీ తరువాయి భాగం..

చెందామన్నారు. ఇప్పటికే ఒక ఎకరంకి లక్ష రూపాయలు దాదాపు పెట్టుబడి పెట్టిన తర్వాత ఇలాంటి ఆదేశాలు ఇస్తే తాము ఎలా బతకాలని రైతులు ఆవేదన చెందారు. తాము పండించిన పూర్తి స్థాయి పంటను ఎన్ని క్వింటాలైనా తీసుకోవాలని ఇందుకు జిల్లా కలెక్టర్ కలగా చేసుకొని మా సమస్యలు పరిష్కరించేంతవరకు ధర్నా విరమించే సమస్య లేదని రైతులు రోడ్డుపై కూర్చున్నారు. వారికి మద్దతుగాస్థానిక రాజకీయ నాయకులు అఖిలపక్ష నాయకులు మద్దతు తెలుపుతూ రైతుల సమస్యలు కచ్చితంగా పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం పత్తి విత్తన ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నడిగడ్డ ప్రాంతానికి పత్తి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక పోలీస్ అధికారులు తాసిల్దార్ తదితర నాయకులు రైతులను ధర్నా విరమించమని కోరిన మాకు జిల్లా కలెక్టరే స్వయంగా వచ్చి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో గద్వాల డి.ఎస్.పి మొగిలయ్య, తాసిల్దార్ జ్యోతిలు చరవాణి ద్వారాజిల్లా అదనపు కలెక్టర్‌తో మాట్లాడించగా ఆర్గనైజర్లు కంపెనీలతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. సుమారు 5 గంటల పాటు రోడ్డుపై రైతులు నిరసన తెలుపడంతో ఎక్కడి వాహనాలు అక్కడే మూడు కిలోమీటర్ల మేర స్తంభించి పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది గురయ్యారు. అలాగే నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమస్యలు పరిష్కరించకపోతే అక్కడే ధర్నా నిర్వహిస్తామని రైతులు అధికారులకు తెలిపారు.

## సింగిల్ విండో చైర్మన్, సంఘ సీఈఓకు సన్మానం

**ఉప్పునుంతల, జూలై 16 ప్రభాతవార్త :** ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయపరపతి సంఘం రాష్ట్ర స్థాయిలో ఉప్పునుంతల ఉత్తమ సొసైటీ నాబార్డ్ అవార్డు డిసిసిబి డైరెక్టర్ , సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు,సంఘం సిఇఒ కొత్త రవీందర్ రావులు ఉత్తమఅవార్డు అందుకోవడంతో బుధవారం అచ్చంపేట సీనియర్ జర్నలిస్టు బండారు శ్రీనివాసులు, రవూఫ్, బాల్ లింగం, తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌లు వారినిశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.మధుసూదన్ రెడ్డి, తాండ్ర తిరుపతయ్యలు ఉన్నారు.

## రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**వనపర్తి రూరల్, జూలై 16, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణం నుంచి చందాపూర్ గ్రామం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణాన్ని బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. శ్రీనివాసపురం వరకు నిర్మించే సిసి రోడ్డు పనులను నాణ్యవంతంగా చేపట్టాలన్నారు.రోడ్డు వెడల్పును తగ్గించకుండా చూడాలని సూచించారు.స్థానిక నాయకులు అధికారులతో సమన్వయమై పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులకురాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ, బ్రహ్మంచారి, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ

**ఊట్కూర్, జూలై16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పలు వీధుల్లోబుధవారం ఇందిరమ్మ ఇండ్లనిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కాంగ్రెస్ పార్టీనాయకులు మాజీ జెడ్పిటిసి సూర్యప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు,పట్టణ అధ్యక్షులు కొక్కులింగం,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు జమాల్,టప్ప యజ్ఞదత్తు,నాసిర్ ఖాన్, కటికే దత్తు, కటిక మోహన్, గ్రామపంచాయతీ సిబ్బంది కనకప్ప, పోలప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పీఆర్టియూ అజెండా

**ఊట్కూర్, జూలై16 ప్రభాతవార్త :** ఊట్కూరు మండలంలో నేడు పీఆర్టియూ టియస్ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యి ఊట్కూరు మండల శాఖ సమక్షంలో 2025 సంవత్సరపు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగించడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల మేరకు సిపియస్ రద్దు, పెండింగ్ డిఏలు, 50 ఫిట్మెంట్‌తో కూడిన పీఆర్సీ, బదిలీలతో కూడిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని, లేని యెడల పీఆర్టియూ టియస్ సంఘ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిసామని అన్నారు.తదుపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు బాలుర, బాలికలఉట్కూర్, చిన్నపోర్ల, పూలిమామిడి,యుపియస్ కొల్లూర్, ఎడివెల్లీ, మల్లేపల్లి, ప్రాథమిక పాఠశాలలు జిపియస్, సిపియస్, శ్రీరామ్ నగర్, యు/ఎం, జడ్.పి.యచ్.యస్,చిన్న పోర్ల యు/యం. లలో సభ్యత్వం చేసారు. మండల అధ్యక్షులు కోరం గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, అధ్యక్షులు ఫజల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో భాస్కర్,సలాం ఆంజనేయులు, విక్టర్ పాల్, గురునాథ్, వెంకటేష్ గౌడ్, మహేష్‌కుమార్, ఆనంద్ శ్రీనివాస్, కుర్మయ్య,అన్ని పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నార